క్లుప్తంగా

సన్మానం



మల్హర్: మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన జాతీయ సేవ రత్న అవార్డు(ఎస్టీ వి భాగం సంత్ సేవాలాల్ మహారాజ్) గ్రహీత ల కావత్ సవేందర్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మం త్రి శ్రీధర్‌బాబు గురువారం ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా సవేందర్ మాట్లాడు తూ.. శ్రీధర్‌బాబు స్ఫూర్తితో సేవ కార్యక్రమా లు నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కరోనా సమయంలో మాస్కులు, నిత్యా వసర వస్తువులు, నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ, ఆర్థిక సాయం తదితర సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు.

ఇంటర్ విద్యార్థినికి..



రేగొండ: మండంలలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొత్తకొండ ఆకాంక్ష ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరం ఫలితాలలో 470కి 467 మార్కులతో స్టేట్ ర్యాంక్ మార్కులు సాధించింది. కాగా ఆమెను గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ శాలువతో సన్మా నించారు. భవిష్యత్‌లో కూడా చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామల పాపిరెడ్డి, జిల్లా నాయకులు హింగే మహేందర్, మాదాడి కరుణాకర్ రెడ్డి, మండల నాయకులు రమేష్, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అన్నదానం

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని భక్తాం జనేయ స్వామి ఆలయంలో నేడు (శుక్రవారం) నుంచి 21 రోజుల పాటు హనుమాన్ మాల ధారులకు అన్నదానం (భిక్ష) ఏర్పాటు చేస్తు న్నట్లు ఆలయ అభివృద్ధి, అన్నదాన కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. అన్నదాన కార్యక్రమం 13 సంవత్స రాల నుంచి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల కృషితో, దాతల సహకారంతో విజయవంతం గా కొనసాగుతుందన్నారు. అన్నదానం చేయా లనుకునే దాతలు భక్తాంజనేయ స్వామి ఆల యంలో సంప్రదించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

నియామకం



మొగుళ్లపల్లి: పోతు గల్లు గ్రామ యునై టెడ్ ఫోరం ఫర్ సమాచార హక్కు చట్టం గ్రామ కన్వీనర్ గా అన్నారపు చంద ర్‌ను నియమించి నట్లు ఆ చట్టం మండల అధ్యక్షుడు కమ లాపురం విజేందర్ గురువారం తెలిపారు. తన నియామకానికి సహకరించిన మండల శాఖ అధ్యక్షుడు విజేందర్‌కు, జిల్లా కమిటీకి నాయ కులు కృతజ్ఞతలు తెలిపారు.

మండల సమావేశం వాయిదా

మహాముత్తారం: మండల కేంద్రంలోని ఎంపీ డీఓ కార్యాలయంలో గురువారం నిర్వహిం చాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయి దా పడింది. కోరం లేక సమావేశం వాయిదా వేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుభద్ర, ఎంపీటీసీలు వసంత, పుట్టపాకరాద వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

189 కేసులు నమోదు

భూపాలపల్లి రూరల్: పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో భూపాలపల్లి స్టేషన్ పరిధిలో 189 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐరమ్య రమ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024 మార్చి 16 నుంచి మే 8 వరకు జరిపిన దాడుల్లో 79 లీటర్ల చక్కెర పాన కంను ధ్వంసం చేసి 945 లీటర్ల నాటుసా రాయిని , 370 కిలోల చక్కెరను, 90 లీటర్ల మద్యంను, 159 లీటర్ల బీర్లను, 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 81 మందిని అదుపులోకి తీసుకొని 29 మందిని తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

వసతులు కల్పించాలి

వాజేడు: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద వసతులను కల్పిం చాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, బీఎల్‌ఓలకు అధికారులు సూచించారు. మం డల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో గురువారం ఎంపీడీఓ విజయ, తహ సీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, డీటీ రాహుల్ చంద్రవర్మ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగు నీరు, టెంట్ ఏర్పాటు చేయాలన్నారు.

వంద రోజుల్లోనే 'గ్యారంటీ'ల అమలు



రేగొండ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



మొగుళ్లపల్లి: ప్రచారం చేస్తున్న నాయకులు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ (కొత్తపల్లిగోరి): కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణరావు అన్నారు. గురువారం కొత్తపల్లిగోరి మండ లంలోని చిన్నకోడేపాక, నిజాంపల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు మార్చే కుట్ర చేస్తుందన్నారు. పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని ఆరోపిం చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ రాంనర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంక టేశ్వర్‌రావు, ఎంపీటీసీలు సందెల స్వప్న, జూపాక రమేష్ సీనియర్ నాయకులు సంపత్‌రావు, గూటోజు కిష్టయ్య, ఉమేష్‌గౌడ్, ఓంప్రకాష్, వీరేం దర్, మటిక సంతోష్, కనకం రమేష్ పాల్గొన్నారు.

టేకుమట్ల: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కోరారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని బూర్నప ల్లి, ద్వారకపేట, వెలిశాల గ్రామాల్లో ఇంటింటి ప్ర చారాన్ని నిర్వహించి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రా న్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కేంద్రం, రాష్ట్రంలో అభివృద్ధి సాధించాలం టే కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని, వాటికి ఓటేస్తే వృ థా అన్నారు. కొయ్యల చిరంజీవి, తోట గట్టయ్య, బండి రవీందర్, గోపగాని మొండయ్య, మల్లేష్, సమ్మెట ఐలయ్య, శ్రీనివాస్,రాజు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మం డల కేంద్రంలోని పెద్దమ్మ చెరువులో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్ద గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేప ట్టారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మె జార్టీతో గెలిపించాలని కోరారు. వనితపున్నంచంద ర్‌రావు, ధర్మారావు, రఫీ, రమేష్, బండారికుమార్ యాదవ్, విజయ్‌కుమార్, ప్రకాష్‌రావు, ఎలేటి నర్సింహారెడ్డి ఉన్నారు.

మాదిగల మద్దతు బీజేపీకే..

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

రేగొండ: ఎస్సీ వర్గీకరణ కోసం మద్దతు ఇచ్చే బీజే పీకి ఓటేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. మం డలంలోని ఓ ఫంక్షన్ హాలులో గురువారం ఏర్పా టుచేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వకుండా మాదిగలను మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభు త్వంలో కూడా ఒక్క మంత్రి పదవి కూడా మాదిగ లకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మన బిడ్డల భవిష్యత్ ఆగమవుతుందని చెప్పారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ అవు తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో భూపాలపల్లి, పరకాల ఇన్‌చార్జ్‌లు వేల్పుల సూరయ్య, అంబాల చంద్రమౌళి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



గుడ్లు అందజేస్తున్న సూపర్‌వైజర్ జయసుధ

చిట్యాల: పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. మండల కేంద్రం లోని వెంకట్రావుపల్లి(సీ) గ్రామంలోని రెండవ అం గన్‌వాడీ సెంటర్లో పిల్లల తల్లులకు బాలమృతం ప్యాకెట్లను సూపర్‌వైజర్ జయప్రద గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. బాలమృతం ప్రాముఖ్యతను పిల్లల తల్లు లకు వివరించారు. ప్రతి రోజు వంద గ్రాముల చొప్పున రోజుకు రెండు సార్లు వేడి పాలలో లేదా వేడి నీటిలో కలిపి తినిపించాలని తెలిపారు. ఇందు లో తొమ్మిది రకాల ప్రొటీన్స్ ఖనిజ లవణాలు కలిగి ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం బాలమృ తంతో పాటు గుడ్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, అరుణ, మహిళ తల్లులు పాల్గొన్నారు.

సీ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి

- జిల్లా వైద్యాధికారి మధుసూదన్



ఆస్పత్రుల యాజమాన్యాలతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ మధుసూదన్

భూపాలపల్లి అర్బన్: ప్రైవేట్ ఆస్పత్రుల్లో సీ సెక్షన్లు తగ్గించాలని, సాధారణ కాన్పులు జరిపించాలని ప్రతీ నెల సీ సెక్షన్ ఆడిట్ రిపోర్ట్స్ అందచేయాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తెలిపారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అన్ని ప్రైవేట్ ఆస్ప త్రుల యజమాన్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ఎంటీపీ, గర్భసంచి తొలగించిన వారి వివరాలను ప్రతీ నెల ఆఫీసులో ఇవ్వాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా ఆస్పత్రులు, క్లినిక్‌లు నిర్వ హిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రతీ హాస్పిటల్‌లో ఫైర్, పొల్యూషన్, బయో మెడికల్ వేస్టేజ్ సర్టిఫికెట్లు కలిగి ఉండాల న్నారు. ఈ సమావేశంలో పీఓ ఎంసీహెచ్ డాక్టర్ శ్రీదేవి, పీఓ డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి కే శ్రీదేవి, ప్రైవేట్ ఆసుపత్రుల యజమా న్యం, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పాల్గొన్నారు.

'బీజేపీతోనే దేశాభివృద్ధి'



విలాసాగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

కాటారం: దేశాభివృద్ధి బీజేపీతో సాధ్యమని బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని విలాసాగర్ లో గురువారం బీజేపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ హామీలు, గతంలో చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రా లను ప్రజలకు అందిస్తూ నాయకులు, కార్యకర్తలు ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ కోసం మోదీమళ్లీ ప్రధానికావడం ఎంతో ఆవశ్యకమన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, మండల నాయకులు పూసాల రాజేంద్రప్రసాద్, డోలి అర్జయ్య, బొంతల రవి, బూత్ అధ్యక్షుడు జోడు రాజు, స్వామియాదవ్, మంత్రి సునీల్, జిల్లెల శ్రీశైలం పాల్గొన్నారు.

'గ్యారంటీ'ల అమలులో విఫలం



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న పుట్ట మధు

కాళేశ్వరం: ఐదు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని కాళేశ్వరం కార్నర్ మీటింగ్‌లో పెద్దపల్లి జెడ్పీచైర్మన్, బీఆర్ ఎస్‌పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధు అన్నారు. గురువారం సాయంత్రం పార్లమెం ట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లా డుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఒక్క గ్యారంటీ కూడా సక్రమంగా అమలు కాలేదన్నారు. ఈ ప్రాంతంలో రేవంత్ రెడ్డి పేరుతో ఇసుక లారీలు తిరుగుతున్నాయని ఆ లారీలను నిలుపడం లేదని ఆరోపించారు. కేసీఆర్ లొల్లి చేస్తేనే రైతులకు రైతు బంధు వేస్తున్నారన్నారు. సీఎం రైతు రుణమాఫీ మీద సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడికిపోయిన ఒట్లు పెట్టుడు, మంథని ఎమ్మెల్యే అబద్దాలు చెప్పుతూ కాలం వెల్లదీస్తు ప్రజలను మోసం చేస్తున్నార నానరు. ఎమ్మెల్యే, ఆయన సోదరుడు బీఆర్ఎస్‌పా ర్టీ నాయకులను రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేస్తు న్నారన్నారు. ఆయన వెంట కాళేశ్వరం మాజీ సర్పం చ్‌లు వెన్నపురెడ్డి వసంత మోహన్‌రెడ్డి, శ్రీపతి బాపు, నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, ప్రకాశ్, గీతాబాయి, సుజాత, జ్యోతి, అలీం, బాపు రావు, మహేష్, మనోహర్, ఒగేష్, రమేష్, తిరుప తిరెడ్డి, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

మొక్కజొన్న కంకులు దగ్ధం

టేకుమట్ల: ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న కంకులు దగ్ధమైన సంఘటన మండ లంలోని ఆశిరెడ్డిపల్లిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధిత రైతు జక్కుల మధు నయ్య కథనం ప్రకారం ఆశిరెడ్డిపల్లి శివారులో ఎకరం భూమిలో మొక్కజొన్న పంట సాగు చేయ గా ఇటీవలే మొక్కజొన్న పంటను కోసి అక్కడే కం కులు వేసినట్లు తెలిపారు. కాగా, పక్క చేనులో రైతు లు చెత్తను కాల్చే క్రమంలో గాలికి మంటలు విస్త రించి మొక్కజొన్న కంకులు మొత్తం దగ్ధమైనట్లు తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అం దించగా వారు చేరుకునే లోపే పంట పూర్తిగా కాలిపోయినట్లు వెల్లడించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట దగ్ధం కావడడంతో తీవ్ర నష్ట వాటిల్లినట్లు ఆందోళన వ్యక్తం చేశారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

టేకుమట్ల: మండల కేంద్రంలోని పురాతన హనుమాన్ దేవాలయ పునర్నిర్మానానికి హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 22 అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్య క్రమం నుంచి గురువారం వరకు 108 రోజుల పాటు ప్రతీ రోజు ఐదు సార్లు భక్తులు హనుమాన్ చాలీసా పారాయణాన్ని చేశారు. 108వ రోజు సందర్భంగా ఆల యంలో భక్తులు వేదమంత్రోచ్చర ణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. హోమం కార్య క్రమంతో పాటు, స్వామివారికి అభిషేకం నిర్వహిం చారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు రావికంటి ఉషాయాద గిరి, కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి రాజయ్య, రేనుకుంట్ల శ్రీధర్, కమిటీ సభ్యులు మచ్చ సారయ్య, బండి మహేందర్, దాసరి కుమా రస్వామి, దాసరి సంపత్, మేకల తిరుపతి, కర్నె రాజయ్య, బూస వెంకటేష్, ఆకోజు వేణు, మాచర్ల ప్రసాద్, మేకల సదయ్య, సుదర్శన్, సరికొమ్ముల ప్రభాకర్, రావికంటి రంజిత్, రాజేశ్వర్‌రావు, శివ నాదుని వేణు, ఆకారపు భుజేంద్రచారి, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథ పురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వెం కటాపురం(కె) సీఐ బం డారి కుమార్ ఆధ్వర్యం లో గురువారం వాహ నాల తనిఖీ నిర్వహిం చారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు అందులోని బ్యాగు లను, లగేజీని సోదాలు చేశారు. కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని వాహనదారులను తెలిపారు. పోలింగ్ దగ్గర పడుతుండటంతో నగదు తరలింపులపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్



మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండ లంలోని పాత ఇస్సిపేట, చింతలపల్లి, వేములపల్లి, ఇస్సిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు చేస్తున్నారో చెప్పాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. రైతులు, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పదేళ్ల పాటు పని చేశామని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకుండానే ప్రజలకు అనేక ఇబ్బందులు పెడతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీ సీ జోరుక సదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు, నాయకులు చదువు అన్నా రెడ్డి, కోడారి రమేష్, ముడుపు రవి, రమేష్, రవీం దరావు తదితరులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో ఓపీ సేవలు



ఓపీ రిజిస్ట్రేషన్ స్కాన్ ప్రారంభిస్తున్న డాక్టర్ తిరుపతి

చిట్యాల: మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో క్యూఆర్ కోడ్‌తో ఓపీ సేవలు పొందవచ్చని సూప రింటెండెంట్ డాక్టర్ జీడి తిరుపతి అన్నారు. గురు వారం ఆస్పత్రిలో క్యూఆర్ కోడ్‌తో ఓపీ సేవల రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో గతంలో వరుస లో నిలబడి ఓపీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కంప్యూటర్ లో వివరాలను నమోదు చేసుకుని ఓపీ స్లిప్ ఇవ్వడా నికి కొంత సమయం పట్టేదని అన్నారు. కానీ అలా కాకుండా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన క్యూఆర్‌కోడ్ వద్ద సెల్‌ఫోన్‌తో స్కాన్ చేసిన తరువాత రిజిస్ట్రేషన్ లో టోకెన్ సంఖ్య వస్తుందని దిన్ని రిజిస్ట్రేషన్ కౌం టర్‌లో చెప్పితే వెంటనే ఓపీ స్లిప్ అందజేస్తారని తెలిపారు. అభా యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని సులభంగా స్లిప్‌ను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ విజయకు మారి, జూనియర్ అసిస్టెంట్ రమేష్, ఈహెచ్ ఎం ఐఎస్ పల్లకొండ శ్రీకాంత్, స్టాఫ్ నర్స్ స్రవంతి, ఉదయశ్రీ, అనిత, సూపర్‌వైజర్ కల్యాణ్, వైద్య సిబ్బంది మహేందర్, సాయి, శ్రీనాథ్, శశికుమార్, కిరణ్, పాల శంకర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మల్హర్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

మహాముత్తారం: బీఆర్ఎస్ మండల ప్రచార కమిటీ కన్వీనర్ పక్కల రాజబాపు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజబాపుకు రాష్ట ఐటీ పరిశ్రమ లు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, నేత కాని రాష్ట నాయకుడు జాడి రాజయ్య, పార్టీ యూత్ వైస్‌ప్రెసిడెంట్ రుబిన్‌నాయక్, రాంచందర్, రవీం దర్ తదితరులు ఉన్నారు.

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన బీసీ సంఘం జిల్లా నాయకుడు విజయగిరి సమ్మయ్య గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమ్మయ్యకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై కూలీల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న మహిళా కూలీలు

కాటారం: అసభ్య పదజాలంతో దూషించాడని ఆరోపిస్తూ మండలంలోని గుండ్రాత్‌పల్లి ఉపా ధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఉపాధిపనులు చేస్తున్న పలువురు మహిళా కూలీలు గురువారం ఎంపీడీఓ బాబు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధిత కూలీలు తెలిపిన వివరాల ప్రకారం గుండ్రా త్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గంగాపురికి చెందిన పలువురు కూలీలు ఉపాధి పనులకు వెళ్లారు. పనులు చేస్తున్న క్రమంలో పని వద్దకు వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి మహిళా కూలీలను అసభ్య పదజాలం, కులం పేరుతో దూషించినట్లు మహిళా కూలీలు ఆరోపించారు. ఆ సమయంలో తమతో పాటు తమ భర్తలు కూడా పనులు చేస్తు న్నారని సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌ను వారించడానికి వారు ప్రయత్నించగా వారిని సైతం అవమానపర్చే లా మాట్లాడరాని వారు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి లో విచారణ చేపట్టి నిర్ధారణ అయితే సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని ఎంపీడీఓ బాబు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో రమాదేవి, శంకరమ్మ, లక్ష్మి, సుమ లత, పోశక్క, సుజాత ఉన్నారు. కాగా, ఈ విష యమై ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతిని 'సాక్షి' వివరణ కోరగా పని ప్రదేశంలో కేవలం ఆరుగురు మహిళా కూలీలు ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తుండగా మిగితా కూలీలతో కలిసి సక్రమంగా పని చేయా లని సూచించడంతో తనతో వాగ్వివాదానికి దిగినట్లు తెలిపారు. సదరు మహిళా కూలీలే అసభ్య కరంగా తనను తిట్టి లేనిపోని నిందలు తనపై వేస్తు న్నారని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో గేదెల మృతి



మృతి చెందిన గేదెలు

భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో నాలుగు గేదెలు మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మం డలంలోని నాగారంలో గురువారం చోటు చేసుకొం ది. గ్రామస్తులు, గేదెల కాపరి దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో మంగళవారం వీచిన గాలికి పొలాల్లో విద్యుత్ తీగలు తెగిపడి ఉన్నాయి. గ్రామానికి చెందిన గేదెలను రోజువారిగా కాపరి దేవేందర్ మేతకు తీసుకెళ్తున్న క్రమంలో ముందు వెళ్తున్న నాలుగు గేదెలు విద్యుత్ తీగలకు తగలడంతో షాక్‌గురై అక్కడిక్కడే కింద పడి మృతి చెందాయి. వెంటనే మిగితా గేదెలను పక్కకు తరలించినట్లు తెలిపాడు. మృతి చెందిన వాటిలో గ్రామానికి చెందిన బైరెడ్డి సమ్మిరెడ్డికి చెం దిన రెండు గేదెలు కాగా, కేశవేన కట్టయ్యకు చెందిన గేదె ఒకటి, రాజిరెడ్డికి చెందిన గేదె ఉంది. ఒక్కొక్క గేదె విలువ సుమారుగా రూ.70 వేల పై ఉంటుం దని, మొత్తం రూ.2.80లక్షలు నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివ రాల ప్రకారం.. మండలంలోని జూకల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో అసం పెల్లి అనిల్, కావాటి సుమన్, కొమ్ము కృష్ణ, బం డారి మహేష్‌లను పట్టుకుని వారి వద్ద రూ.4500, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నామ న్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. పోలీస్ సిబ్బంది సిద్దార్థ, నవీన్, అస్లాం, లింగన్న తదితరులు ఉన్నారు.